keratam.in
www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
శనివారం, 12 నవంబర్ 2022
పేజీలు : 08

# రేపు ఆర్యవైశ్యుల వన సమారాధన




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం(రేపు) ఎస్ఎన్.మూర్తి తోటలో ఘనంగా నిర్వహించబడుతుందని వన సమారాధన ఆహ్వాన కమిటీ కన్వీనర్ భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ శ్రీ చెరుకూరి కృష్ణమూర్తి , కో-కన్వీనర్ కురివెళ్ల ప్రవీణ్, నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష కార్యదర్శులు గోళ్ళ రాధాకృష్ణ, గుమ్మడవెల్లి శ్రీనివాస్ మరియు కార్యవర్గం సభ్యులు తెలిపారు. పవిత్ర కార్తీకమాస సందర్భాన్ని పురస్కరించుకొని, గోపూజ, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు మరియు ఇతర పూజా కార్యక్రమాలైనా ఉసిరి చెట్టుకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ , కార్తీక మాస ప్రాశస్యాన్ని తెలియజేసే విధంగా , ఆధ్యాత్మికంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు . అదేవిధంగా వన సమారాధనకు విచ్చేయుచున్న వారికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు . ఈ కార్యక్రమాన్ని ఆర్యవైశ్యులందరూ పాల్గొని వన సమారాధనను విజయవంతం చేయాలని కోరారు.

## అబుల్ కలాం

# మనందరికి ఆదర్శం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, దేశ రక్షణ కోసం ఉద్యమాన్ని తన భుజాలపై వేసుకుని నడిపించిన స్వాతంత్ర సమరయోదుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఎందరికో ఆదర్శప్రాయుడని, ఆయన్ను యువకులందరు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైన ఉందని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు మహ్మద్ జావిద్ అన్నారు. శుక్రవారం ఖమ్మం నగర అధ్యక్షులు మహ్మద్ జావిద్ ఆధ్వర్యంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను ఖమ్మం నగరంలోని పంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిన దుర్గప్రసాద్, జావిద్ ఆయన సేవలను కొనియాడారు. చాలా సామాన్యుడి నుంచి ఎంతో పెద్ద స్థాయికి ఎదిగి, దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాటం చేసిన మహనీయుడు ఆజాద్ అని అన్నారు. స్వాతంత్ర పోరాటం కోసం ఉద్యమాన్ని ప్రజలకు తెలియజేసేందుకు స్వంతంగా పత్రికను స్థాపించి ప్రజలకు పోరాటాన్ని అందించిన వ్యక్తి అని అన్నారు. స్వాతంత్ర పోరాటం అనంతరం కొత్త ప్రభుత్వం హాయంలో తొలి విద్యశాఖమంత్రి 1947 -57వరకు పదేళ్ళపాటు సేవలందించారని అన్నారు. మారుమూల గ్రామాలకు సైతం విద్యను అందించేందుకు ప్రయత్నం చేసి సక్సెస్ అయ్యారని అన్నారు. ఆయన దేశానికి ఎంతో విలువైన విద్య విలువైన సేవలను అందించారని, ఆయన సేవలను మరవలేనివని అన్నారు. అనంతరం ఉర్దూ పత్రిక రిపోర్టర్ గా పనిచేస్తున్న హాఫీజ్ మహ్మద్ జవాధ్ సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన్ను ఘనంగా సన్మానం చేశారు. మరింత ప్రజలకు సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పిసిసి మెంబర్ వెద్దే నారాయణ, ఏలూరి రవికుమార్, ఖమ్మం నగర మైనారిటీ అధ్యక్షులు ఎస్ కె అబ్బాస్, మైనార్టీ రాష్ట్ర నాయకులు రబ్బానీ, గౌస్ పాషా, ముజాహిద్ , జహీర్, మెహ్మూధ్, అబ్దుల్ అహద్, ఇబ్రహీం, తది తరులు పాల్గొన్నారు.

## తల్లాడ, ఖమ్మం రూరల్‌లో

# మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం తల్లాడ మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని మిట్టపల్లి, అన్నారు గూడెం, పినపాక, నారాయణపురం గ్రామాలను సందర్శించారు. అన్నారు గూడెంలో ఎస్.కె. యాకుబ్ పాషా కుమారుని అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. పిన్ని ధనమ్మ, పుల్లమ్మలు ఇటీవల చనిపోగా వారి కుటుం బాలను పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా తల్లాడలో పొట్టేటి జనార్ధన్ కు ఇటీవల గుండె శస్త్ర చికిత్స జరగ్గా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పినపాకలో ఇటీవల మృతి చెందిన హెంగార్డు నాగిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వీటితో పాటు పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, టీఆర్ఎస్ జిల్లా నాయకులు మట్టా దయానంద్, వైరా మున్సిపల్ ఛైర్మన్ సూతకాని జైపాల్, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్రి నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్, ఎంపీటీసీ గోవిందు శ్రీనివాసరావు, జోసఫ్, పాసంగుల పాటి లక్ష్మినారాయణ, బాణోతు నరసింహారావు, జి. లక్ష్మిరెడ్డి, సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, వైరా జెడ్పీటీసీ నంబూరి కనకదుర్గ తదితరులు ఉన్నారు.

**ఖమ్మం రూరల్ మాజీ ఎంపీ పొంగులేటి**

తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి శు క్రవారం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని కాచిరాజుగూడెం, ఎం.వి.పాలెం, అరకొడు తండ, అరకొండ, ముత్తగూడెం, చిన్నతండా, సాయిగణేష్ నగర్, దానవాయిగూడెం, బారుగూడెం గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఆర్థికసాయాలను అందజేశారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురిని పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురి ప్రస్తుత ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకోన్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట తెరాస రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.



# అమృతమ్మ ఆశయ సాధనకు ఉద్యమించాలి

## సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



**నేలకొండపల్లి,కెరటం న్యూస్**

ఏటుకూరి అమృతమ్మ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ఉద్యమించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో సిపిఐ(ఎం) సానుభూతి పరురాలు ఏటుకూరి అమృతమ్మ ప్రథమ వర్ధంతి సభ పార్టీ మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. తొలుత అమృతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి తమ్మినేని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తూ ప్రజలపై పెను భారాలు మోపుతున్నారని విమర్శించారు. పెరిగిన నిత్యవసర ధరల భారంతో సామాన్య ప్రజానీకం, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎరువుల భారంతో రైతులు, నిరుద్యోగం వల్ల ఉపాధి దొరక్క యువత, నిత్యవసర ధరలభారంతో సామాన్య ప్రజానీకం అవస్థలు పడుతుంటే పరిష్కరించాల్సిన ప్రధాని మోడీ కులం పేరుతో మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారని మండిపడ్డారు. రామగుండంలో మోడీ రాకకు నిరసనగా వామపక్షాల ఆధ్వర్యంలో నేడు చేపట్టిన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. డిసెంబర్ 5వ తేదీన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఖమ్మం నగరంలో జరిగే భారీ బహిరంగ సభకు వ్యవసాయ కార్మికులు, రైతులు, అసంఘటిత రంగ కార్మికులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మండలంలోని రాజేశ్వరపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆకుతోట అనంతలక్ష్మి కుటుంబాన్ని తమ్మినేని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, రచ్చ నరసింహారావు, బెల్లం లక్ష్మి, మారుతి కొండలరావు, దేగల వెంకటేశ్వరరావు, ఎడ్ల తిరుపతిరావు, రాసాల కనకయ్య, రాసాల నవీన్, బండి రామమూర్తి, కె.వి చారి తదితరులు పాల్గొన్నారు.

## చింతల రమేష్‌కు

# కాంగ్రెస్ నేత జావేద్ పరామర్శ



**రఘునాథపాలెం, కెరటం న్యూస్**

చిమ్మపూడి గ్రామం లో వైస్ ఎంపీపీ దాడిలో గాయపడిన, డి వై యఫ్ఐ రాష్ట్ర సభ్యులు చింతల రమేష్ ని ఖమ్మం నగర అధ్యక్షులు, పీసీసీ మెంబర్ మహ్మద్ జావిద్ పరామర్శించారు. దాడి జరిగినట్లు తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు తన నివాసానికి వెళ్లి పరామ ర్శించారు. ఆయన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. జరిగిన సంఘటన విషయంలో బాధపడుతున్నట్లు తెలిపారు. వైస్ ఎంపీపిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో కమిషనరేట్ కార్యాలయ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో 8వ డివిజన్ కార్పొరేటర్ లకవాత్ సైదులు, 5వ డివిజన్ కార్పొరేటర్ పల్లెబోయిన చంద్రం, ఏలూరి రవికుమార్, రెంటాల ప్రసాద్, బోయిన వెంకట నరసయ్య, కోటపాడు సర్పంచ్ బాతుల సుధాకర్, కొంతేముక్కుల నాగేశ్వర్ రావు, మారం కరుణాకర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జోనాబోయినపాపయ్య, గ్రామ మాజీ అధ్యక్షులు ఏలమారెడ్డి వెంకట్ రెడ్డి, గ్రామ ఉప అధ్యక్షులు కనతల వెంకన్న, తిరుమల భద్రా రెడ్డి, అల్లు వెంకట్ రెడ్డి, కోటేరు నర్సిరెడ్డి, మరకల సంజీవ్ రెడ్డి, పావురాల వెంకన్న, లింగాల వెంకట్ రెడ్డి, భాగం గురవయ్య, గోవర్ధన్, యాదగిరి, బొడపట్ల శ్రీను, తది తరులు పాల్గొన్నారు.

## మధిరలో ఎంపీ నామ

# విస్తృత పర్యటన



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

టీఆర్ఎస్ లోక్ సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం కూడా ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటిం చారు. ఈ సందర్భంగా ఎంపీ నామ మధిరలో పర్యటించి, పలు కుటుంబాలను పరామ ర్శించారు. మధిర పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాద్యాయులు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఐజక్ విజయ్ కుమార్ కుటుంబ సభ్యులను, వంకాయలపాటి నాగేశ్వరరావు, పార్టీ నాయకులు కోనా జగదీష్ కుటుంబాన్ని, వంకాయలపాటి కృష్ణమూర్తి కుటుంబాన్ని, యన్నం సుంకిరెడ్డి, షేక్ కరీం, చెన్నంశెట్టి గోవర్ధన్ తదితర కుటుంబాలతో పాటు దెందుకూరు లో కొడవటి మధుసూధన్ రావు కుటుంబాన్ని ఎంపీ నామ పరామర్శించి, సానుభూతి తెలిపారు. మృతులకు సంతాపం తెలిపారు. మృతుల చిత్ర పటాలకు పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. మృతుల పవిత్ర ఆత్మలకు శాంతి కలగాలని ప్రార్ధించారు. ఈ సందర్భంగా నామ మృతుల చిత్ర పటాలకు పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, తన్నీరు రవికుమార్, మధిర మున్సిపల్ చైర్మన్ లతా జైపాల్, పార్టీ ప్రముఖులు పల్లబోతు వెంకటేశ్వరరావు, అరిగే శ్రీను బిక్కి కృష్ణప్రసాద్, రంగిశెట్టి కోటేశ్వరరావు, కూనం నాగేందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, చిత్తారు నాగేశ్వరరావు, తన్నీరు హరీష్, పాల్గొన్నారు.

## ఆకుతోట అనంతలక్ష్మి మృతికి

# తమ్మినేని, కందాల సంతాపం

### ఐకమత్యానికి ఆదర్శం ఆకుతోట కుటుంబమని కితాబు




**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

ఉమ్మడి కుటుంబంలో అమ్మగా, కుటుంబ సభ్యులందరినీ ఐక్యంగా నిలిపి సంపూర్ణ జీవితాన్ని కొనసాగించి అక్టోబర్ 29వ తేదీన మృతిచెందిన ఆకుతోట అనంతలక్ష్మి (92) కుటుంబాన్ని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పాలేరు శాసన సభ్యులు కందాల ఉపేందర్‌రెడ్డి పరామ ర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియ జేశారు. శుక్రవారం మధ్యాహ్నం నేలకొండపల్లి మండలం రాజేశ్వర పురం గ్రామంలోని అనంతలక్ష్మి ఇంటికి వెళ్ళిన తమ్మినేని వీరభద్రం, కందాల ఉపేందర్ రెడ్డి దివంగత ఆకుతోట అనంతలక్ష్మి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈసందర్భంగా తమ్మినేని వీరభద్రం కుటుంబ సభ్యులను పరామ ర్శించారు. రాజేశ్వ రపురం గ్రామంలో ఆకుతోట లక్ష్మీనారాయణ, అనంతలక్ష్మి దంపతుల కుటుంబం ఆప్యాయతలు, అను భూతులు కలబోసిన ఉమ్మడి కుటుంబంగా ఐక్యంగా ఉన్నదని, ఒక పెద్ద కుటుంబంలో అనంతలక్ష్మి తల్లిగా పిల్లలం దరినీ చక్కగా చదివించి ప్రయోజకుల్ని చేశారని, పిల్లలందరూ అభ్యుదయ భావాలు కలిగి తోటి వారికి సాయం చేసే ఆలోచనతో ఉంటారని కొనియాడారు. వారి కుటుంబం ఐక్యంగా ఉండటం ద్వారా ఈ ప్రాంతంలో అందరి అభిమానాలు పొందారని పేర్కొన్నారు. దివంగత ఆకుతోట అనంతలక్ష్మి, లక్ష్మీ నారాయణ దంపతుల కుమారులు నాగేశ్వ రరావు, వెంకటేశ్వ రరావు, శ్రీనివాసరావు (ఆర్టీసీ ఖమ్మం డిపోడ్యూటీ చార్ట్ కంట్రోలర్), మురళీ, ప్రసాదు, మల్లికా ర్జునరావు కుమార్తెలు రాజ్యలక్ష్మి, ఉషాలక్ష్మి అల్లుళ్ళు మిట్టపల్లి నరేందర్, తిపిరిశెట్టి నరేందర్ తదితరులను పరామర్శించి కుటుంబ సభ్యులందరూ ఐక్యంగా ఉండాలని అమ్మా నాన్నల వారసత్వాన్ని కొనసాగిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోతినేని సుదర్శన్ రావు, బండి రమేష్, నున్నా నాగేశ్వరరావు, తోటకూరి రాజశేఖర్, రాసాల కనకయ్య,యలమద్ది వెంకటేశ్వరరావు,రాసాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆత్మగౌరవ పతాక టీఎన్జీఓస్

### హైదరాబాద్ జిల్లా నూతన కమిటీ సమావేశంలో టీఎన్జీఓస్ నేత అఫ్జల్ హసన్ కితాబు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

టీఎన్జీఓ యూనియన్ ఉద్యోగుల ఆత్మగౌరవ పతాకమని ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్ అన్నారు. హైదరాబాద్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికకు అతిథిగా హాజరైన ఆయన హాజరయ్యారు. టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా సేవా రత్న, సేవా భూషణ్ డాక్టర్ సయ్యద్ మాజీదుల్లా హుస్సేని (ముజీబ్) ఐదవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం హైదరాబాద్ యూనియన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికకు సంబం ధించిన ప్రొసీడింగ్‌ను సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మామిళ్ళ రాజేందర్ హైదరాబాద్ జిల్లా యావత్ తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందిందని, హైదరాబాద్ జిల్లా చేస్తున్న సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు అటు సామాన్య ప్రజలకు ఇటు ఉద్యోగులకు ఉపయోగ కరంగా ఉంటు న్నాయని, ఉద్యోగుల సంక్షేమానికి వారి సమస్యల పట్ల స్పందిస్తున్న తీరు వారి హృదయాలలో చెరగని స్థానం సంపాదిం చిందని, ఉద్యోగులకు చేదోడు వాదోడుగా ఉంటూ వారి సమస్యల పట్ల స్పందిస్తూ వారు చేస్తున్న కృషితోనే శుక్రవారం ఐదవ సారి హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావటం ఒక ఉదాహరణ అని వారి సేవలు అభినంద నీయం అన్నారు. డాక్టర్ ముజీబ్ ఐదు సార్లు ఏకగ్రీవంగా ఎన్నిక కావటం అనేది వారి పనితీరుకు నిదర్శనం అని ఒక సామాన్యుడిగా తాను చేసిన వివిధ సాంఘిక కార్యక్రమాలకు సేవారత్న మరియు సేవాభూషణ్ అవార్డుతో సత్కరించారని ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. అలాగే జిల్లా కార్యవర్గంలో జిల్లా కార్యదర్శిగా ఎస్ విక్రమ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు, సహాయ అధ్యక్షుడు, ప్రచారా కార్యదర్శి, ఆర్గనిసింగ్ సెక్రటరీ, కార్యాలయ సెక్రటరీ, సంయుక్త కార్యదర్శి ఈ.సీ. సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎ.ఎమ్. చంద్రశేఖర రావు పేరుమీద ఏ.ఎమ్.చంద్రశేఖర్ మెమోరియల్ ఎగ్జిక్యూటివ్ హాల్ ని పెద్దలు మామిళ్ళ రాజేందర్, టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా సేవా రత్న, సేవా భూషణ్ డాక్టర్ సయ్యద్ మాజీదుల్లా హుస్సేని (ముజీబ్) ఐదవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. సంబంధిత ప్రొసీడింగ్ ఆర్డర్ల ను సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు .మామిళ్ళ రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్, సత్యనారాయణ గౌడ్, కొండల్ రెడ్డి, ఉమాదేవి, కస్తూరి వెంకట్, శైలజా, వివిధ జిల్లాల అధ్యక్షులు లక్ష్మణ్, నరేందర్, అఫ్జల్ హసన్, రవిప్రకాష్, శ్రీరాం, శ్రీకాంత్ చేతులమీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హాసన్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ జిల్లా యావత్ తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందిందని, హైదరాబాద్ జిల్లా చేస్తున్న సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు అటు సామాన్య ప్రజలకు ఇటు ఉద్యోగులకు చేదోడు వాదోడుగా ఉంటున్నాయని దానికి కృషి చేస్తున్నందుకు ముజీబ్ అభినందనీయులు అని డాక్టర్ ముజీబ్ ఐదు సార్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం



హైదరాబాద్ జిల్లాకు తాను చేసిన సేవలకు ననిదర్శనం అని వారి సేవలు మరవరా నిదని గుర్తు చేశారు. ఒక సామాన్యుడీగా తాను చేసిన వివిధ సాంఘిక కార్యక్రమాలకు సేవారత్న మరియు సేవాభూషణ్ అవార్డుతో సత్కరించారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా బి.వెంకటరెడ్డి మోహన్ రావులు వ్యవహరించారు. హైదరాబాద్ టీ ఎన్ జీ ఓ యూనియన్ నవీకరణ మరియు ఏఎమ్‌చంద్రశేఖర్ చేసిన సేవలకు గుర్తింపుగా యూనియన్ హాల్ కు వారి నామకరణం చేసి శుక్రవారం టీ ఎన్ జీ ఓ యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్ అన్న మరియు రాయకంటి ప్రతాప్ చేతుల మీదుగా ప్రారంభించారు.



# విద్యతోనే సమాజంలో గుర్తింపు

## జాతీయ విద్యాదినోత్సవంలో ఎంపీ నామ





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తల్లిదండ్రులు తమ బిడ్డల్ని ఉన్నత చదువులు చదివించి, వారి బంగారు భవిష్యత్ కు గట్టి పునాది వేయాలని టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని తెలంగాణా మైనార్టీస్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్ట్యూషన్స్ సొసైటీ (టిఎంఆర్ఇఐఎస్) విద్యా సంస్థలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపీ నామ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. తొలి ఉప రాష్ట్రపతి, భారత రత్న అవార్డు గ్రహీత మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. నెహ్రూ క్యాబినెట్లో తొలి విద్యా శాఖా మంత్రిగా పని చేసి, తన రచనల ద్వారా సమాజాన్ని ప్రభావితం చేసిన గొప్ప మహనీయుడని పేర్కొన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో మైనార్టీస్ కు పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించడం ఒక చరిత్ర అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి, వారి పిల్లలు విద్యాభివృద్ధికి సమున్నత స్థానం కల్పించారని అన్నారు. రాష్ట్రంలో మైనార్టీలకే కాకుండా బడుగు, బలహీన వర్గాల వారి పిల్లల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. వెనుకబడిన వర్గాల జీవితాల్లో కేసీఆర్ నూతన వెలుగులు నింపుతున్నారని అన్నారు. విద్యా పరంగా పడే పునాదే భవిష్యత్లో సమాజంలో మంచి గుర్తింపును, గౌరవాన్ని తీసుకువస్తాయని తెలిపారు. ఉన్నతమైన ఆశయంతో చదివే విద్యనే మన ఆర్ధికాభివృద్ధికి మార్గాన్ని సుగామం చేస్తుందన్నారు. మనం ఎంత ఎదిగినా చదివే మనకు ఉన్నత విలువలు, మహోన్నత స్థానాన్ని కల్పించి, గుర్తింపును తీసుకువస్తుందన్నారు. ప్రపంచంలో ఒక్క విద్యకే గుర్తింపు ఉందని, మరేదానికి అంత గుర్తింపు లేదని అన్నారు. తాను ఎంత ఎత్తుకు ఎదిగినా తనకు ఇంకా చదువుకోవాలని కోరిక మెండుగా ఉందంటూ తన చిన్ననాటి విశేషాలను పిల్లలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో నామ పంచుకున్నారు. ఇనిస్ట్యూషన్ ఉపాధ్యాయులు, సిబ్బంది పిల్లల్ని తమ సొంత బిడ్డల్లా చూసుకుని, ఉన్నతులుగా క్రమశిక్షణతో పెంచడం ఎంతో అభినందనీయమని నామ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీల కోసం 204 స్కూల్స్, రెసిడెన్షియల్ కాలేజీలు, జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేయడం గర్వంగా ఉందన్నారు. మైనార్టిస్ విద్యాసంస్థలే కాకుండా యావత్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టడడం వల్ల విద్యా పరంగా కూడా మనం దూసుకుపోతున్నామని అన్నారు. అన్ని చోట్ల మౌళిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజెస్ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల విజిలెన్స్ ఆఫీసర్లు జమీల్ పాష, సీతారాములు, రీజినల్ కో ఆర్డినేటర్ అరుణకుమారి, ప్రిన్సిపల్ అబిదా సాల్మ్, రఘునాధపాలెం మెడికల్ ఆఫీసర్ పి. ఉషారాణి తో పాటు నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు ,కృష్ణ ప్రసాద్, సంస్థ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ నామ ను స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది శాలువతో సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, సిబ్బందికి నామ జ్ఞాపికలను అందజేశారు.



# వైద్య సేవల్లో రాణించాలి

## శ్రీరక్ష నూతన భవన సందర్శనలో ఖమ్మం ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నెహ్రూ నగర్లో నూతన భవనంలో ఏర్పాటు చేసిన శ్రీరక్ష ఆస్పత్రిని ఖమ్మం ఎంపీ, టీఆర్ఎస్ లోక్సభ పక్షనేత నామ నాగేశ్వరరావు శుక్రవారం సంద ర్శించారు. ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన వివిధ విభాగాలను నామ సందర్శించి, పరిశీలించారు. నామ ఈ సందర్భంగా శ్రీరక్ష హాస్పిటల్ మేనేజ్మెంట్, ప్రముఖ వైద్యులు డా.గోంగూర వెంకటేశ్వర్లుతో పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించి పేరు తెచ్చుకోవాలన్నారు. డా.గోంగూర వెంకటేశ్వర్లు ఎంపీ నామను శాలువాతో సత్కరించారు. నామ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీరక్ష మేనేజర్ వేణుగోపాల్, నల్లమల వెంకటేశ్వరరావు, కనకమేడల సత్య నారాయణ, బాణాల వెంకటేశ్వర్లు, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ నామ వెంట ఉన్నారు.



### ఎంపీ నామ కార్యాలయానికి

# జనసందోహం

## ప్రజలనుండి వివిధ సమస్యలపై వినతులు స్వీకరణ



**ఖమ్మం, కెరటం న్యూస్**

టీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయం శు క్రవారం సందర్శకులతో కిక్కిరిసింది. ఎంపీనామ క్యాంప్ కార్యాల యంలో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రజలకు అందు బాటులో ఉండి, వినతులు స్వీకరించారు. ఖమ్మం పార్లమెంట్ నియోజవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి ప్రజలు ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, బ్రాహ్మణ సంఘం వారు, ఇలా అన్ని వర్గాల వారు నామను కలిసి, తమ అన్ని రకాల సమస్యలు వివరించి, వినతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ నామ వారి సమస్యలపై తక్షణమే స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యలను పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా వివిధ మండలాల పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు నామను కలసి, సమస్యలపై వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వ రరావు, బాణాల వెంకటేశ్వర్లు, దిశ కమిటీ సభ్యురాలు చింతలచెర్వు లక్ష్మీ, కనకమేడల సత్యనారాయణ, తన్నీరు రవికుమార్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### కుర్నపల్లి గ్రామంలో

# పోలీసుల మెగా వైద్యశిబిరం



**చర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి**

చర్ల మండల పరిధిలో గల కుర్నపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో సుమారుగా 500 కుటుంబాలకు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని చర్ల పోలీసులు ఏర్పాటు చేయడం జరిగింది. కుర్నపల్లి, ఎర్రబోరు, బోదనెల్లి, రామచంద్రపురం, బత్తినపల్లి, కొండవాయి గ్రామాలకు చెందిన 500ల కుటుంబాలు ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డా.వినీత్. జి ఐపిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాలలో నిపుణులైన వైద్యుల బృందం సహాయంతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయ్యడం జరిగిందని ఆయన తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గుత్తికోయ గ్రామాల ప్రజల సమస్యలను పరిష్కరిం చడంలో భాగంగానే వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకే జిల్లా పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుందని ఆయన తెలియజేసారు. అర్ధరాత్రి సమయాల్లో గ్రామాల్లోకి వచ్చి మావోయి స్టులు అమాయకపు ఆదివాసి గిరిజనులను చంపడం క్రూరమైన చర్య అని ఆయన అన్నారు.ప్రజల మద్దతు లభించకనే అర్ధరాత్రి వేళల్లో ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. గ్రామాల్లోని యువత బాగా చదువుకొని మంచి ఉద్యోగాల్లో చేరి,ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని, తమ గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ఆయన కోరారు. కుర్నపల్లి గ్రామంలో పెద్ద ఎత్తున మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన చర్ల పోలీసులను వారు ప్రత్యేకంగా అభినం దించారు. ఇటీవల కుర్నపల్లి గ్రామంలో మావోయిస్టుల చేతిలో క్రూరంగా హత్య చేయబడిన ఉప సర్పంచ్ ఇర్పా రాముడు ఇంటికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను ఎస్పీ పరామ ర్శించారు.వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా పోలీస్ శాఖ ఉంటుందని మనోధైర్యాన్ని నింపారు. అంతే కాకుండా ప్రభుత్వం తరఫున వారికి అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను వీలైనంత త్వరలో అందేలా చర్యలు చేపడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ రోహిత్ రాజ్, ఐపిఎస్ లు మరియూ చర్ల సిఐ అశోక్, ఎస్సై రాజు వర్మ,గ్రామ సర్పంచ్ సరస్వతి,141 సీఆర్పీఎఫ్ అధికారులు, భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరిం టెండెంట్ రామకృష్ణ, వైద్యులు రాజశేఖర్, సునీల్, జగదీష్, రమాకాంత్ మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమి మీద

# గిరిజనేతరుల పెత్తనం ఏంటి?




**దుమ్ముగూడెం నవంబర్ 11 కెరటం న్యూస్:**

మండల పరిధి సీతానగరం రెవిన్యూ గ్రామంలో సర్వే నంబర్ 14 గల ప్రభుత్వ భూమిపై గిరిజనేతరులైన దళితులకు 1/70 చట్టానికి విరుద్ధంగా మండల రెవిన్యూ అధికారులు ఎలా హక్కు కల్పిస్తారని ఏ ఎస్పీ డివిజన్ అధ్యక్షులు సొందే మల్లుదొర ప్రశ్నించారు. శుక్రవారం ఏ వి ఎస్పి ఏ.ఎస్పీ సమావేశం గోవిందపురం గ్రామం లో తుర్స చంటి అద్యక్షన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నా డివిజన్ అధ్యక్షుడు సొందె మల్లుదొర మాట్లాడుతూ సర్వే నంబర్ 14 లో భూమిని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో మౌలిక వసతుల కల్పన లో భాగంగా ఆటస్థలం కొరకు కేటాయించిన భూమి ప్రభుత్వ భూమి అని పంచనామ చేసి పర్ణశాల గ్రామపంచాయతీ కి అప్పగించిన అధికారులు ఏజెన్సీలో వారి ఇష్టానుసారముగా ప్రభుత్వ భూమిని 1/70 చట్టాన్ని ఉల్లంఘన చేస్తు గిరిజనేరులైన దళితులకు హక్కు కల్పించే ప్రయత్నాలు చేయడం ఆదివాసీ సంక్షేమ పరిషత్ వ్యతిరేకిస్తుందని ఆగ్రహం వ్యక్తపరిచారు అధికారులారా మీకు గిరిజనేతరులైన దళితులపై అంత ప్రేమ ఏంటని ? ఏమైన మాముళ్ళకి ఆశపడి ఇంత అక్రమము చేస్తూన్న కల్లుమాసుకోని నిద్ర పోతున్నారా అని ప్రశ్నించారు. అధికారులు ఆ భూమి పై వివాదం నడుస్తున్న విషయం తెలిసి తెలవనట్టు ఉన్నారా..! ఆదివాసులు సహనాన్ని పరిక్షిం చోద్దని అట్టి ప్రభుత్వ స్థలంలో గిరిజనేతరుల అక్రమాలు తొలగించి వివాదస్పదంగా ఉన్న సంఘటను ఆదికారులు ఎంత త్వరగా సరి చేస్తే అంత మంచిది అట్టి ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అది నంలో తీసుకోవాలి లేనియెడల ఆదివాసీ సంక్షేమ పరిషత్ అధ్వర్యంలో ఆదివాసుల తో అట్టి భూమిపై ఉద్యమం చేపడతామని అవసరమైతే ఉన్నత అధికారుల దృష్టికి చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణ బాబు తెల్లం రవి క్రిష్ణ తెల్లం రాము శ్రీను కామేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి 2వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**అంగన్వాడీ టీచర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి రత్నకుమారి**




**దుమ్ముగూడెం నవంబర్ 11 కెరటం న్యూస్ :**

అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి శనివారం జరిగే అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఏ ఐ టి యు సి అనుబంధం ) జిల్లా 2 వ మహాసభను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి నోముల రామిరెడ్డి అంగన్వాడీ టీచర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి రత్నకుమారి పిలుపునిచ్చారు శుక్రవారం జరిగిన అసంఘం సమావేశంలో ఏ ఐ టి యు సి మండల కార్యదర్శి నోముల రామిరెడ్డి ప్రాజెక్టు కార్య దర్శి రత్న కుమారి లు పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి రంగాన్ని కేంద్ర ప్రభుత్వం విస్తరిస్తుందని అంగన్వాడి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రభుత్వం నుంచి రావాల్సిన రాయితీలను ప్రతి అంగన్వాడీ టీచర్ కి వర్తించే చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న టీ ఏ డిఏ లు వెంటనే విడుదల చేయాలని అంగన్వాడి కేంద్రాన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అనుసంధానం చేసే జిఓని రద్దుచేసి అంగన్వాడికి ప్రత్యేక నిధులు కేటాయించాలని అన్నారు శనివారం కొత్తగూడెం పట్టణంలో జరిగే అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఏ ఐ టి యు సు అనుబంధ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 2 వ మహాసభలో ఈ సమస్యల అనింటిపై చర్చించి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నరసమ్మ లక్ష్మి ఏఐటియుసి మండల నాయకులు తాటిపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# భద్రాద్రి అభివృద్ధి పై బిజెపి స్పష్టమైన వైఖరి చెప్పాలి

**భద్రాద్రి అభివృద్ధికి కేంద్ర నిధులు కేటాయించాలి**



**భద్రాచలం కెరటం న్యూస్**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధి పై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని భద్రాద్రి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని భాజపా కిసాన్ మోర్చా రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు సందర్భంగా భద్రాచలం వచ్చిన భాజపా రాష్ట్ర నాయకులు భద్రాద్రి విషయంలో ఎందుకు జాప్యం చేస్తున్నారో ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు..శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పట్టణ పార్టీ కార్యవర్గ సమావేశం పందా ఆనంద్ అధ్యక్షతన జరిగింది..ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ దక్షిణ అయోధ్య భద్రాచలంపై భాజాపాకు ఏమాత్రం ప్రేమ ఉన్న కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని భద్రాద్రి అభివృద్ధికి ఆటంకం మారిన ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణలో కలిపేందుకు భాజపా ప్రభుత్వం కేంద్రంలో ఆర్డినెన్స్ తేవాలని అన్నారు..మునుగోడు ఉప ఎన్నికల్లో తెలంగాణలో మతోన్మాద చర్యలను కమ్యూనిస్టులు కట్టడి చేశారని కమ్యూనిస్టులను విమర్శించే నైతిక హక్కు భాజపాకు లేదని అన్నారు. భవిష్యత్తులో కూడా తెలంగాణలో భద్రాచలంలో కూడా భాజపాకు స్థానం లేదని అన్నారు.. కిసాన్ మోర్చా రాష్ట్ర స్థాయి తరగతులు భద్రాచలంలో నిర్వహించడం భాజపా నాయకుల వ్యక్తిగత వ్యవహారమని కానీ భద్రాచల ప్రాంతానికి భాజపా ఏమి న్యాయం చేసిందో ఈ సందర్భంగా చెప్పాలని రాంప్రసాద్ డిమాండ్ చేశారు..ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు. సీనియర్ నాయకులు తమ్మల వెంకటేశ్వరరావు. సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్. సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు బల్ల సాయికుమార్ .మారెడ్డి శివాజీ. లంకపల్లి విశ్వనాథ్ .మీసాల భాస్కరరావు .బత్తుల నరసింహులు. ఎస్వీఎస్ నాయుడు. హిమాం ఖాసిం. ముప్వా రామలక్ష్మి. బైరు వరలక్ష్మి .తదితరులు పాల్గొన్నారు.

# లైఫ్ సర్టిఫికెట్ కేంద్రం ప్రారంభం




**భద్రాచలం కెరటం న్యూస్**

భద్రాచలం లోని పాత ఎల్ ఐ సి ఆఫీసు రోడ్డు లోని డాక్టర్ ఉదయ్ ఆసుపత్రికి ఎదురుగా గల ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు టియస్ ఫోలియో యాప్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్లు తీయడం జరుగుతుంది. సంబంధిత ఆఫీసులో పి పి ఓ ఐ.డి నెంబర్. అకౌంట్ నెంబర్ తీసుకు రావాలి. అదేరోజు శరత్ మ్యాక్సీవిజన్ కంటి ఆసుపత్రి వరంగల్ వైద్యుల చే ఉచిత కంటి పరీక్షా శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్రానికి హెల్త్ కార్డులు కలిగిన రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అర్హులు. వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం శుక్లాలు ఉన్నవారిని అదే రోజు వారి వ్యానులో తీసుకువెళ్లి ఆపరేషన్లు చేసి మరల మన ఆఫీసు వద్ద దింపుతారు. వీరికి ఉచిత భోజన వసతి సౌకర్యాలు. ఉచితంగానే మందులు ఇస్తారు గావున శిబిరంకు వచ్చునపుడు తప్పనిసరిగా హెల్త్ కార్డు తీసుకురాగలరు. ఇదేరోజు జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షు లు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె యస్ ఎల్ వి ప్రసాద్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు వై.మంగయ్య. కోశాధికారి డి.కృష్ణ మూర్తి. నాళం సత్యనారాయణ. సుబ్బయ్య చౌదరి. టి. శివప్రసాద్. మాదిరెడ్డి రామ్మోహనరావు. పంపన సత్యనారాయణ. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన ప్రజాపంపిణీ బియ్యాన్ని

**పట్టుకున్న సివిల్ సప్లై అధికారులు**

**దుమ్ముగూడెం నవంబర్ 11 కెరటం న్యూస్:**

పేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పంపిణీ కి చెందిన అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు ములకపాడులో ఓ రైస్ మిల్లు ప్రజా పంపిణీకి చెందిన పదికింటల బియ్యం అక్రమంగా నిర్వహించినట్టు సమాచారం తెలుసుకున్న సివిల్ సప్లై ఆర్ఐ శ్రీరామ్ సిబ్బందితో రైస్ మిల్ పై దాడి చేయగా పది క్వింటాల బియ్యం దొరికిందని, ఈ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకోగా ఈ బియ్యం ప్రజా పంపిణీ కి చెందినది కాదని బియ్యం నిల్వ ఉంచిన వ్యక్తి అధికారులకు తెలపడంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ బియ్యాన్ని అప్పగించారన్నారు. శనివారం నిపుణుల అధికారులు ఈ బియ్యం ప్రజా పంపిణీ కి చెందినవా లేక సాధారణ బియ్యమా అన్న విషయాన్ని పరిశీలించి నిర్ధారించనున్నట్లు ప్రజా పంపిణీకి చెందిన బియ్యం అని తేలితే చట్టపరంగా కేసులు పెట్టమనట్లు అధికారి తెలిపారు.

# అక్రమ కలప స్వాధీనం



**దుమ్ముగూడెం నవంబర్ 11కెరటం న్యూస్**

దుమ్ముగూడెం అటవీ రేంజ్ పరిధిలోని జిన్నెలగూడెం గ్రామంలో శుక్రవారం ఫారెస్ట్ అధికారులు అక్రమంగా తరలి చేందుకు సిద్దందా ఉన్న 9 టేకు దిమ్మలను స్వాధీనం చేసుకున్నారు. జిన్నెలగూడెం గ్రామంలో ఓ ప్రత్రి పొలంలో టే కుదిమ్మలు అక్రమంగా దాచివుంచేరన్న విశ్వనీయ సమాచారంతో ఫారెస్ట్ రేంజి అధికారిని కనకమ్మ దుమ్ముగూడెం ఫారెస్ట్ అధికారులు ఆధ్వర్యంలో పత్తి పొలంలో నిల్వ ఉంచిన 50వేల విలువ కలిగిన టేకు దిమ్మలను స్వాధీనం చేసుకుని భద్రాచలం ఫారెస్ట్ డిపో కార్యాలయానికి తరలించారు. ఈ దాడుల్లో దుమ్ముగూడెం డిఆర్ఓ శోభన్, ఎఫ్ బి ఓ విజయ, సుస్మిత, రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.